అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

◆ వ్యవసాయశాఖ మంత్రిని రంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతోగె లిపించాలి

◆ మంత్రిసతీ మణిసిం గిరెడ్డి వాసంతి ◆ ఏదుల పల్లెనిద్రలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం

ఏదులలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

సోలీపూర్‌లో వృద్ధురాలితో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సింగిరెడ్డి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 17: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ సర్కార్‌ను మరోమారు అధికారంలోకి తెచ్చుకుందామని, వనపర్తి జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచిన వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం ఏదుల మండల కేంద్రంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏదులను మండలం చేసి గ్రామస్తుల కల నెరవేర్చిన మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోమారు గెలిపిస్తే మండలాన్ని అన్నివిధాలుగా మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. రైతుల శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ సర్కార్ పని చేస్తుందని, ఏదుల రిజర్వాయర్‌తో సాగు, తాగునీటి కష్టాలు ఉండవన్నారు. కేసీఆర్ సర్కార్ అధికారంలోకి వస్తే ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతుబంధు ఎకరానికి రూ.16వేలు, వంట గ్యాస్ రూ.400, పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వచ్చే ఏప్రిల్-మే నుంచి రేషన్ కార్డుపై సన్నబియ్యం సరఫరా చేస్తారన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు దశలవారీగా సొంత భవనాల నిర్మాణం, ఆసరా పింఛన్లు దశలవారీగా రూ. 5016, దివ్యాంగులకు రూ.6వేలు అందజేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న కేసీఆర్ సర్కార్‌ను నిలబెట్టుకుందామని, వనపర్తి జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోమారు గెలుపించుకునేందుకు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ నరేందర్, సుల్తాన్, కోఆప్షన్ సభ్యుడు మతీన్, సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతి యాదవ్, గ్రామపెద్ద శ్రీనివాస్‌రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం జిల్లా డైరక్టర్ పరశురాంయాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, మహిళా కమిటీ అధ్యక్షురాలు అనురాధ పాల్గొన్నారు.

ప్రగతి ప్రదాతను గెలిపిద్దాం

◆ మంత్రి సతీమణి వాసంతి, కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజస్విని

సోలీపూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డాక్టర్ ప్రత్యూష, తేజస్విని

ఖిల్లాఘణపురం, నవంబర్ 17: వనపర్తి నియోజకవర్గ అభివృద్ధితోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేసిన నాయకుడికి మరోసారి అవకాశం ఇచ్చి మరింత అభివృద్ధి చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి, కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజస్విని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సోలీపూర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వారికి గ్రామ మహిళలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపించారని, వైద్యం, విద్య, వ్యవసాయం తదితర అభివృద్ధి పనులు చేసి రాష్ట్రంలోనే అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన వనపర్తి జిల్లాను నిలిపారని గుర్తుచేశారు. రైతుల కన్నీరు తెలిసిన సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి రైతులకు సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత కరెంట్, సబ్సిడీ ఎరువులు, విత్తనాలను అందిస్తూ రైతుల కళ్లలో సంతోషాన్ని నింపారన్నారు. అదేవిధంగా బీడువారిని ఖిల్లాఘణపురం మండలాన్ని సస్యశ్యామం చేసిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండల అభివృద్ధితోపాటు సోలీపూర్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. అభివృద్ధిని చూసి మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌పాం సలహా మండలి సభ్యులు లక్ష్మారెడ్డి, సర్పంచ్ పద్మశ్రీ, మార్కెట్ వైస్ చైర్మన్ బాలీశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పురేందర్‌రెడ్డి, రాష్ట్ర సహకార సభ్యులు పురుషోత్తం, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకుఎంపిక

హాకీ జట్టుకు ఎంపికైన వనపర్తి క్రీడాకారులు

వనపర్తి టౌన్, నవంబర్ 17: జాతీయ పురుషుల హాకీ పోటీలకు వనపర్తి క్రీడాకారులు ఎంపికైనట్లు హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్‌గౌడ్, కుమార్ తెలిపారు. ఈనెల 17నుంచి 28వరకు చెన్నైలో హాకీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న 13వ జాతీయ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర జట్టుకు వనపర్తి క్రీడాకారులు ఆదిత్యసాగర్, భరత్‌కుమార్‌గౌడ్, సందీప్ ఎంపికయ్యారని వారు చెప్పారు. జాతీయ క్రీడల్లో చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రం, జిల్లాకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని హాకీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నిరంజన్‌గౌడ్, రామ్మోహన్, వాహిద్, రమేశ్ ఆకాంక్షించారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

వైద్యపరీక్షలు చేయించుకున్న విద్యార్థినులతో వైద్యసిబ్బంది

గోపాల్‌పేట, నవంబర్ 17: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయలంలోని విద్యార్థినులకు శుక్రవారం డాక్టర్ క్లేవిన్ మార్క్ వైద్య, ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులబారిన పడకుండా రక్షించుకోవచ్చన్నారు. మొత్తం 300మంది విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీప్తి, హెల్త్ సూపర్‌వైజర్ సుచిత్ర, కౌసల్య వైద్యసిబ్బంది వెంకటమ్మ, కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నగదును సీజ్ చేస్తున్న పోలీసులు

పోలీసుల తనిఖీ : రూ.70వేల నగదు సీజ్

పెద్దమందడి, నవంబర్ 17: ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మద్యం, డబ్బు సరఫరాను అరికట్టేందుకు పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలను చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని వెల్టూర్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టగా హైదరాబాద్ నుంచి కర్నూల్ వెళ్తున్న బుడ్డారెడ్డి తిప్పారెడ్డి కారులో ఆధారాలు లేని రూ.70వేల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. రూ.50వేలకు మించి డబ్బు తీసుకెళ్తే వాటికి ఆధారాలు చూపించాలని సూచించారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమించి డబ్బు, మద్యం తదితర వాటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో పద్మశాలి / పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

LAND FOR SALE

★ Clear Title Dry Agricultural Land Two Acres for Sale: Pothepally Village, Veldanda Mandal, Kalwakurthy Division, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers, Serious Buyers with available funds may send their offer on Whatsapp. Documents will be shown to short-listed Buyer. Contact: 8712202596.
NT-95601

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794